ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 32.0
కనిష్ఠం 23.4

ANDHRAJYOTHY



యాదాద్రి భువనగిరి

5

గురువారం 1 ఆగస్టు 2024

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	528.00 (164.2680)	2,83,360	6,844
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.00 (3.79)	541.52	501.52
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	103.64 (1.10)	188	నిల్

చికెన్ ధరలు | లైవ్ : రూ.135 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.240

రియల్‌ఎస్టేట్ వ్యాపారం త్వరలో పుంజుకోనుందా?. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మించే రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రభుత్వం రూ.1500 కోట్లు కేటాయించడంతో ఇక పనులు చకచకా సాగనున్నాయా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇన్నాళ్లు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిస్తేజంగా ఉన్న రియల్‌ఎస్టేట్ వ్యాపారం ఇక నుంచి పరుగులు పెట్టనుంది.

- (ఆంధ్రజ్యోతి-యాదాద్రి)



ఆర్ఆర్ఆర్‌తో వ్యాపారుల్లో

చిగురిస్తున్న ఆశలు

- రాజధానికి చేరువలో ఉన్న యాదాద్రిలో పరిశ్రమలు స్థాపిస్తారని ఆశాభావం
- నూతన పరిశ్రమల ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తు

రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రస్తుతం స్తబ్దంగా ఉంది. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణంపై ప్రభుత్వం ఓ ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఈమేరకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించింది. దీంతో రియల్ వ్యాపారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆర్ఆర్ఆర్‌తో రియల్ వ్యాపారం పుంజుకుంటుందని వ్యాపారులు ఆశాభావంతో ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా హైదరాబాద్ నగరానికి చేరువలో ఉండటంతో పాటు ఈ ప్రాంతంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని పునర్నిర్మించడంతో ఈ ప్రాంతంలో రియల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగింది. గత ఏడాదిన్నరగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కసారిగా తగ్గిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం మారిపోయి... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ ప్రభుత్వ హయాంలో రియల్‌వ్యాపారం పరుగులు పెడుతుందా? అన్న అంశంపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. జిల్లాలో పలు రూ.కోట్లలో పెట్టుబడులు పెట్టి... లేఅవుట్లు, వెంచర్లు రూపొందించి... విక్రయానికి సిద్ధంగా ఉంచారు. అయితే వ్యాపారం పుంజుకోవడం ప్రభుత్వం నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. జిల్లాకు ప్రత్యేక పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏమైనా మంజూరు చేస్తుందా? అనేఅంశం రియల్ ఎస్టేట్ వ్యాపారం వృద్ధిలో కీలకంగా మారుతుంది.

ఆర్ఆర్ఆర్‌తో పరిశ్రమల కారిడార్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రీజినల్ రింగ్‌రోడ్డును భారత్ మాల పరియోజన పథకం కింద నిర్మిస్తున్నట్లు స్పష్టం చేశాయి. ఆర్ఆర్ఆర్ నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. ఈ రోడ్డుకు దక్షిణ, ఉత్తర విభాగాలకు కలిపి ఒకే నెంబరు ఇవ్వాలని ఇటీవల కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విన్నవించారు. జిల్లాలోని చౌటుప్పల్ మండలం దండుమల్కాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటుచేశారు. ఈ పార్కులోకి హైదరాబాద్ నగరంలో ఉన్న పరిశ్రమలు ఒక్కొక్కటిగా తరలి రానున్నాయి. అయితే ఈ రోడ్డు నిర్మాణంతో ప్రభుత్వం తుర్కపల్లి, యాదగిరిగుట్ట, బీబీనగర్, భువనగిరి మండలాల్లోని ఇండస్ట్రియల్ ఏరియా ల్లో కొత్తగా పరిశ్రమల కారిడార్‌ను ఏర్పాటు చేస్తుందని..., ప్రభుత్వం ఇందుకు సన్నద్ధంగా ఉందని చర్చ సాగుతోంది. టీఎస్ఐఐసీ ఇప్పటికే సేకరించిన భూముల్లో గ్రీన్, ఆరెంజ్ జోన్‌లుగా ఏర్పాటుచేసి, నూతనంగా పరిశ్రమలు స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం ఈ ప్రాంతం అభివృద్ధిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

ఉత్తర భాగం నిర్మాణంలో 1852 ఎకరాల భూసేకరణ



ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం నిర్మాణంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 1852.44ఎకరాల మేర భూసేకరణ చేపట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు రైతుల పొలాల్లో సర్వే నిర్వహించి... హద్దురాళ్లను సైతం నాటారు. ఏయే రైతు ఎంతమేరకు భూములు కోల్పోతున్నారన్న అంశంపై కేంద్రం ఇప్పటికే 3డీ నోటిఫికేషన్ జారీచేసింది. ప్రస్తుతం ఉన్న అలైన్‌మెంట్ ప్రకారం ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం మొత్తం సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని 19 మండలాలకు చెందిన 113 గ్రామాల మీదుగా వెళ్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 34 గ్రామాల మీదుగా ఆర్ఆర్ఆర్‌ను నిర్మించనున్నారు. జిల్లాలోని తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్ మండలా ల మీదుగా ఆర్ఆర్ఆర్‌ను నిర్మించనున్నారు. అయితే ఈ మండలాల్లో ఆర్ఆర్ఆర్ వెళ్లే చోట వ్యాపారులు భూములు విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. రియల్ మార్కెట్‌కు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్న సందిగ్ధంలో పడ్డారు. మరికొంతమంది వ్యాపారులు మాత్రం ప్రస్తుతం భూముల ధరలు తగ్గిపోవడంతో ఇదే అవకాశంగా విక్రయించేందుకు సన్నద్ధమవుతున్నారు. 'రియల్' వ్యాపారం మరోసారి ఊపందుకుంటుందన్న ఆశాభావంతో ఉన్నారు.

తగ్గిన రిజిస్ట్రేషన్లు

యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్, భువనగిరి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా కొనసాగుతున్న సమయంలో రోజువారీగా 150 వరకు ప్లాట్ల రిజిస్ట్రేషన్లు అయ్యేవి. ప్రస్తుతం 30 నుంచి 40 రిజిస్ట్రేషన్లు కావడం లేదు. పలు మండలాల్లో ప్లాట్ల కొనుగోలుదారులు రీసేల్ చేద్దామంటే కొనేందుకు ఎవ్వరూ ముందుకు రావడంలేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. జిల్లాలో భువనగిరి, బీబీనగర్ మండలాల్లోనే ప్లాట్ల రీసేల్ జరుగుతున్నాయి. ఈ ప్రాంతం అభివృద్ధిపై ప్రభుత్వం నిర్ణయం కోసం వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం చేపట్టనున్న ప్రాజెక్టులను బట్టి మార్కెటింగ్‌ను చేసేందుకు వ్యాపారులు సన్నాహాలు చేస్తున్నారు.



బదిలీల దుమారం

- వెనుకంజ వేయడంలో అంతర్యమేమిటి
- బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ నేతలు



గుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్, జూలై 31: యాదగిరిగుట్ట దేవస్థానం ఉద్యోగుల బదిలీలు నిలివేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చెప్పడంలో అంతర్యమేమిటని బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు కర్రె ప్రవీణ్, గుంటిపల్లి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య ప్రశ్నించారు. బుధవారం గుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీగా ఉండి, గుట్ట దేవస్థానంలో అవినీతి పెరిగిందని, వెంటనే ఉద్యోగులను బదిలీ చేయాలని డిమాండ్‌చేసిన విప్ అయిలయ్య, ఈ నెల 30న అసెంబ్లీ సమావేశంలో దేవస్థానం ఉద్యోగులను బదిలీ చేయవద్దని మంత్రి కొండా సురేఖను కోరడంలో మతలబు ఏమిటన్నారు. దేవస్థానంలో ఉద్యోగాలు చేస్తున్న కొంతమందికి అర్హత లేకున్నా పదోన్నతి కల్పించడానికి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగులుగా విధుల్లో చేరి ఇక్కడే పదోన్నతి పొంది పదవీవిరమణ కూడా చేస్తుండడం ఎంత వరకు సమంజసమన్నారు. సమావేశంలో సీనియర్ నాయకుడు బెలిదె అశోక్, పట్టణ ఉపాధ్యక్షుడు బందారపు మల్లేష్‌గౌడ్, మందోజు నరేష్, సుడుగు రాజిరెడ్డి, ఆకుల చంద్రమౌళి, ఆలేటి కర్ణ, బోడ బుచ్చిబాబు, మధు, రాము, శ్యామ్, సురేష్ పాల్గొన్నారు.

మాట మార్చిన విప్ : సీపీఐ

యాదగిరిగుట్ట దేవస్థానం ఉద్యోగులను గతంలో బదిలీ చేయాలని చెప్పి, అధికారంలోకి రాగానే బదిలీలు నిలిపివేయాలని మాట మర్చడాన్ని సీపీఐ ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, జిల్లా సమితి సభ్యులు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి దేవస్థానంలో కొంతమంది ఉద్యోగులు అవినీతికి పాల్పడుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని గతంలో బీర్ల అయిలయ్య సీపీఐ, ఇతర పక్షాలతో కలిసి అనేక పోరాటాలు చేశారని చెప్పారు. ఈ నెల 30న అసెంబ్లీలో విప్ అయిలయ్య మాట్లాడుతూ దేవస్థానం ఉద్యోగులను బదిలీ చేయవద్దని కోరడం సరికాదన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, నాయకులు గోరేటి రాములు, ఆరె.పుష్ప, మునుకుంట్ల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముడుపులు తీసుకొని ఆపేశారు : బీఆర్ఎస్

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దేవస్థానం ఉద్యోగుల నుంచి రూ.2కోట్లు తీసుకొని బదిలీలు కాకుండా ఆపేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్ ఆరోపించారు. వారు గుట్టలో పార్టీ ముఖ్యుల సమావేశంలో మాట్లాడారు.

పెట్టుబడికి రుణాలు అందించాలి

కలెక్టర్ హనుమంతు కే.జండగే



జిబ్లక్‌పల్లి కెనరాబ్యాంకులో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భూదాన్‌పోచంపల్లి, జూలై 31: ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ రెండో విడత అయిన రైతులకు రెన్యువల్ చేసి పంట పెట్టుబడికి తిరిగి రుణాలు అందించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే బ్యాంకర్లకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని జిబ్లక్‌పల్లి గ్రామంలోని కెనరా బ్యాంకును ఆయన తనిఖీ చేశారు. రెండో విడత రైతుల రుణమాఫీ అమలు తీరును, వివరాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కెనరాబ్యాంకు మేనేజర్ భిక్షమాచారి, భూదాన్‌పోచంపల్లి మండల వ్యవసాయాధికారి మహ్మద్ ఎజాజ్ అలీఖాన్ ఉన్నారు. అంతకు ముందు భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని మార్కండేయనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. తాగునీటి వసతి, టాయిలెట్ పనులు, విద్యుత్ పనులను పరిశీలించారు. వాటర్ ట్యాంకును ప్రతీ 15రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని ఆదేశించారు. మునిసిపాలిటీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలు, పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, కమీషనర్ కె వీరారెడ్డి, ఏఈ శ్రీరాములు పాల్గొన్నారు.

కలెక్టర్ వచ్చారు.. పాఠశాల ఆవరణ శుభ్రం అయ్యింది

కలెక్టర్ పట్టణంలోని మార్కండేయనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణను పరిశీలించారు. ఆవరణ పూర్తిగా వ్యర్థమైన చెట్లు పెరిగి అపరిశుభ్రంగా కనిపించింది. దీంతో కలెక్టర్ స్థానిక కమిషనర్ వీరారెడ్డిని పిలిచి పరిస్థితిపై నిలదీశారు. దీంతో మునిసిపల్ పారిశుధ్య సిబ్బందితో వెంటనే పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేయించారు.

రాష్ట్రంలో బదిలీల ప్రక్రియ మొదలవడంతో కీలక పోస్టుల కోసం పైరవీలు ఆరంభమయ్యాయి. రాజకీయ పలుకుబడి వినియోగించుకొని ముఖ్యమైన స్థానాల్లో తిష్టవేసిన అధికారులు, ఆ స్థానాలు వదిలేందుకు ఇష్టపడడం లేదు. దీంతో బదిలీల ప్రక్రియ సజావుగానే జరుగుతుందా? అన్న సందేహం వ్యక్తమవుతోంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)



కీలక పోస్టుల కోసం

పైరవీలు



- రెవెన్యూ శాఖలో తీవ్రప్రయత్నాలు
- రవాణా, ఎక్సైజ్‌శాఖల్లో పాతుకుపోయిన వారిని కదలించాలనే సూచనలు
- పశుసంవర్ధకశాఖలో పనిచేసేందుకు ముందుకురాని అధికారులు
- పారదర్శకంగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఉద్యోగుల బదిలీల ప్రక్రియ ప్రహసనంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని కీలకమైన రెవెన్యూ శాఖలో రాజకీయ పైరవీలు ఊపందుకున్నాయి. దశాబ్దాలుగా పాతుకుపోయిన ఉద్యోగులు, అధికారులు మళ్లీ అవే స్థానాల్లో లేదంటే, సమీప విభాగాల్లో పోస్టింగుల కోసం పైరవీలు మొదలు పెట్టారు. మరోవైపు కీలకమైన మండలాల్లో తహసీల్దార్ పోస్టులు పొందేందుకు కొందరు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రవాణా, ఎక్సైజ్ శాఖల్లో బదిలీల ప్రక్రియ మొదలవక మునుపే కీలకమైన స్టేషన్లు, యూనిట్లు, విభాగాల్లో పోస్టులు పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరంచేశారు. ఎమ్మెల్యేలు, సంఘాల నేతల సహకారంతో అనుకూలమైన పోస్టింగులకోసం ప్రయత్నాలు చేస్తుండడం చర్చనీయాంశమైంది.

రెవెన్యూలో పాతుకుపోయిన ఉద్యోగులు కదులుతారా..? లేదా..?

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట కలెక్టరేట్లతోపాటు కీలకమైన మిర్యాలగూడ, సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి, చౌటుప్పల్, కోదాడ రెవెన్యూ డివిజన్లలో పనిచేయడానికి అధికారులు, ఉద్యోగులు ఆసక్తి చూపుతున్నారు. సంబంధిత పోస్టుల్లో తమను నియమించేలా సహకరించాలని ఎమ్మెల్యేలు, కీలకనాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కీలకమైన భూసేకరణ కొనసాగే మండలాల్లో, హైదరాబాద్ నగరానికి సమీపం లో ఉన్న మండలాలకు, జాతీయ రహదారులపై ఉన్న మండలాల్లో, మైనింగ్ నిర్వహణ ఉన్న ప్రాంతాల్లో తహసీల్దార్లు గా పనిచేసేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొందరు అధికారులు ఎమ్మెల్యేల సిఫార్సులతో ఉధృతంగా ప్రయత్నాలు చేస్తున్నారన్న చర్చ సాగుతోంది. మరోవైపు కీలకమైన కలెక్టరేట్లు, డివిజన్ కార్యాలయాల్లో దశాబ్దాలుగా పాతుకుపోయిన ఉద్యోగులు మళ్లీ ఏదో రూపంలో ఇక్కడే కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేటల్లో కొందరు అధికారులు ఇదే తరహాలో కలెక్టరేట్ నుంచి డివిజన్ కార్యాలయానికి, డివిజన్ కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు మారేలా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. రెవెన్యూశాఖలో ఉన్నతాధికారుల కనుసన్నల్లో కీలక వ్యవహారాలను చక్కబెట్టే స్థాయిల్లో ఉండే ఈ అధికారులు మళ్లీ తమ ప్రాభవం తగ్గకుండా సమీపంలోనే పోస్టులు పట్టాలని ప్రయత్నిస్తున్నారని, ఈ బదిలీల్లోనైనా వీరిని కదిలించకపోతే బదిలీల ప్రయోజనమేముంటుందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. రాజకీయ నేతలు.. ప్రధానంగా ఎమ్మెల్యేలు ఇలాంటి వారికి సహకరించకుండా ఉంటేనే బదిలీల పర్వం సజావుగా సాగుతుందని, దీనిపై ఉన్నతాధికారులు, పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు.

రవాణా, ఎక్సైజ్ శాఖల్లోనూ..

కీలకమైన ఎక్సైజ్, రవాణా శాఖల్లోనూ ఉమ్మడి జిల్లాలో కొన్ని సెక్షన్లలో, యూనిట్లలో ఉద్యోగులు, సిబ్బంది పాతుకుపోయారని, వారిని ఈ బదిలీల్లోనైనా స్థానచలనం కలిగించాలనే డిమాండ్లు ఇతర ఉద్యోగుల నుంచి వస్తున్నాయి. ఎక్సైజ్ శాఖలో కొందరు ఉద్యోగులు దశాబ్దాలుగా ఒకే డివిజన్‌లో స్టేషన్లు, సెక్షన్లు మారు తూ పనిచేస్తున్నారని, ఈ డివిజన్లలో వీరు ఆడిందే ఆట పాడిందే పాట గా సాగుతుందని, అధికారులు ఎవరు వచ్చినా, వ్యవహారాలన్నీ వీరే చక్కబెడుతుండడంతో వీరిపైన ఆరోపణలు కూడా దండిగానే వస్తున్నాయి. ఇలాంటి వారిని గుర్తించి బదిలీల్లో స్థానచలనం కలిగించాలని కోరుతున్నారు. మరో కీలకమైన రవాణాశాఖ యూనిట్లలోనూ కొందరు ఉద్యోగులు ఇదే తరహాలో పాతుకుపోయారని తెలుస్తోంది. జాతీయ రహదారి, సరిహద్దు యూనిట్లు, పారిశ్రామిక ప్రాంత సమీప యూనిట్లలో పనిచేసే ఉద్యోగుల్లో కొందరు ఇలా దశాబ్దాలుగా పాగావేసి యూనిట్లను శాసించే స్థాయికి ఎదిగారన్న ఆరోపణలున్నాయి. ఈ దఫా కూడా బదిలీలు మొదలవగానే తమ కుర్చీలు మారకుండా, మారినా ఆఫీసు నుంచి చెక్‌పోస్టులకు, చెక్‌పోస్టుల నుంచి ఆఫీసులకు, లేదం టే ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఇలా ఏదైనా యూనిట్ మారకుండా ఉండేలా అప్షన్లు పెట్టుకునేందుకు సిద్ధమైన ట్లు తెలుస్తోంది. ఈసారి బదిలీల ప్రక్రియ మొదలవగానే ఇలాంటి వారిని గుర్తించాలని, రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు సైతం వీరికి ఆస్కారమివ్వకుండా పారదర్శకంగా బదిలీలు సాగే లా చూడాలని కోరుతున్నారు.

అమ్మో పశుసంవర్ధక శాఖా !

పశుసంవర్ధకశాఖలో పనిచేయాలంటే ఉద్యోగులు జంకుతున్నారు. ఈ శాఖలో గత ప్రభుత్వ హయాంలో గొర్రెల స్కామ్ జరగడం, బాధ్యులపై కేసులు నమోదవడంతో కీలక అధికారి పోస్టులతోపాటు కీలకమైన సెక్షన్లలో పనిచేసే ఉద్యోగుల కోసం బదిలీల్లో ఎవరూ ఆప్షన్లు పెట్టుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో గొర్రెలస్కామ్‌లో దళారుల వద్ద కొనుగోలు చేశారనే ఆరోపణలు విచారణలో తేలడంతో రూ.18కోట్ల బిల్లులు పెండింగ్‌లో పడిపోయాయి. వారంతా దళారులేనని ప్రభుత్వం నిర్ధారించి బిల్లులు ఆపడంతో ఇక్కడ బాధ్యతల్లోకి వస్తే ఈ ఒత్తిడి ఎదుర్కోవాల్సి ఉంటుందనే భయంతో అధికారులెవరూ ఈ పోస్టులోకి రావడానికి సు ముఖత చూపడంలేదు. దీంతోపాటు కీలకమైన వైద్యాధికారులు, సెక్షన్ ఉద్యోగుల కొరత ఉండడంతో ఈ పోస్టులకు డిమాండ్ లేకుండా పోయింది. ఏది ఏమైనప్పటికీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ శాఖల్లో ఏళ్ల తరబడి పాతుకుపోయిన వారికి స్థానం చలనం కలిగిస్తారా? లేక అదే స్థానంలో తిష్ట వేసేలా రాజకీయ నేతలు సహకరిస్తారా? అనే అంశం చర్చనీయాంశమైంది.

సబ్‌రిజిస్ట్రార్ల బదిలీలు

- 15 మంది అధికారులకు స్థానచలనం
- బుధవారం రాత్రి ఉత్తర్వులు

7

బీఆర్ఎస్ నేతలూ.. తీరు మార్చుకోండి

- లేదంటే ప్రజలు గ్రామాల్లో తిరగనివ్వరు
- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



శాసనసభ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న ప్రభుత్వ విప్

భువనగిరి అర్బన్, జూలై 31: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ.. నేతలు తీరు మార్చుకోవాలని, లేదంటే ప్రజలు గ్రామాల్లో తిరగనివ్వరని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శాసన సభ మీడియా పాయింట్ వద్ద బుధవారం విప్ మాట్లాడారు. ప్రతిపక్ష పాత్ర పోషించలేని దద్దమ్మలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలని ఎద్దేవా చేశారు. అధికార పక్షాన్ని చీల్చి చెండాడుతానన్న మాజీ సీఎం కేసీఆర్ ఎక్కడున్నారోనని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారని, పదేళ్ల అధికారంలో ఉండి కూడా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు. సభలో దళితుడిని అవమానించిన చరిత్ర బీఆర్ఎస్‌దేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రైతులు, ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజుకు 14గంటలు పని చేస్తున్నారని చెప్పారు.

ఎస్ఆర్‌టీఆర్ఐలో స్కిల్

యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపీ నర్సయ్యగౌడ్ లేఖ

భూదాన్‌పోచంపల్లి, జూలై 31: రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీని భూదాన్‌పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ(ఎస్ఆర్‌టీఆర్ఐ)లో ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ లేఖ రాసినట్లు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపాధి కల్పనలో ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం కొంత మందికే పరిమితం అవుతున్నందున 'నైపుణ్య శిక్షణ - ఉపాధి కల్పన' రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ప్రధాన ఎజెండా అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ మధ్య 'స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ' ఏర్పాటు చేస్తానని ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జలాల్‌పూర్‌లోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ 100 ఎకరాల విస్తీర్ణంలో నడుస్తోందని తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్ యూనివర్సిటీని ఎస్ఆర్‌టీఆర్ఐలో ఏర్పాటు చేయాలని కోరారు. స్కిల్ యూనివర్సిటీని ఇక్కడ ఏర్పాటు చేస్తే, అటు ఖర్చు తగ్గడమే కాకుండా త్వరగా కార్యరూపం దాల్చడానికి దోహదపడుతుందన్నారు.

ప్రతిభావంతులను గుర్తించేందుకే వాక్‌ఫర్ ఇన్నోవేషన్

జిల్లా యువజన క్రీడల అధికారి ధనుంజనేయులు



వాక్‌ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా క్రీడల అధికారి ధనుంజనేయులు

భువనగిరి రూరల్, జూలై 31: గ్రామీణస్థాయిలో ఆవిష్కరణల స్ఫూర్తిని గుర్తించేందుకే వాక్‌ఫర్ ఇన్నోవేషన్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కె.ధనుంజనేయులు అన్నారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో వాక్‌ఫర్ ఇన్నోవేషన్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆవిష్కరణల నైపుణ్య ప్రతిభావంతులను గుర్తించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ పాపిరెడ్డి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు

భువనగిరి రూరల్, జూలై 31: క్రమశిక్షణ, వృత్తి నిబద్ధతతో విధులు నిర్వహించే ఉద్యోగులను సమాజం ఎన్నటికీ మరవదని జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు అన్నారు. భువనగిరి అదనపు జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నర్సింహారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం కోర్టులో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి దంపతులను సన్మానించి మాట్లాడారు. న్యాయశాఖలో విధులు నిర్వహించే వారు క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉండడం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి డి.నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కవిత, అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకట్‌రెడ్డి, కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన రాష్ట్ర కిసాన్‌మోర్చా నేతలు

భువనగిరి రూరల్, జూలై 31: రైతులందరికి రుణమాఫీ వర్తింపజేసేలా కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరినట్లు కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. రుణమాఫీ కాని రైతులు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెం.8886100097కు ఫోన్ చేయాలన్నారు. ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45
ఏషియన్ సినిమార్ - ఆర్.సి.పురం 1.35,7.35
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.50,7.45
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,10.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.55,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 12.10pm

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

గవర్నర్‌కు స్వాగతం



హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న జిష్ణుదేవ్‌వర్మను అభినందనలు చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



SKML MOTION PICTURES THRO GANESH BHARI 9299992173, 9296509333


రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717


SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,6.00

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల




సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | వైజయంతి 70 ఎ/సి - నాచారం | BR హైటెక్ - మాదాపూర్ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | సాయిరంగ 70 - మియాపూర్ | విజేత 70 ఎ/సి - బోరబండ | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



PVR INOX PICTURES RELEASE: 9963883444

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
లక్ష్మీకళ సినిప్లెడ్ ఎ/సి - మూసాపేట్ 11.30,2.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,6.15 | సాయిపూజ థియేటర్ - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00 | తాజ్‌మహల్ 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ్ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

SURAKSHA ENTERTAINMENT MEDIA

మల్టీప్లెక్స్: 150/-, సింగిల్ స్క్రీన్: 110/- 80/- 50/-



సప్తగిరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మీకళ సినిప్లెడ్ - మూసాపేట్ | అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ | తాజ్‌మహల్ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఉమ్మడి జిల్లాలో సబ్‌రిజిస్ట్రార్ల బదిలీలు

- 15 మంది అధికారులకు స్థానచలనం
- కొన్నిచోట్ల ఆరోపణలు ఎదుర్కొన్న వారికి పెద్దపీట
- బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసిన అధికారులు

నల్లగొండ, జూలై 31: స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో ఎట్టకేలకు బుధవారం రాత్రి సబ్‌రిజిస్ట్రార్లను బదిలీచేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీలకు చివరి రోజుగా ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇంకా పలు శాఖల్లో బదిలీలు నిలిచాయి. అయినప్పటికీ ప్రభుత్వం వివిధ శాఖలలో ఉద్యోగుల బదిలీలను రెండో దశలో చేపట్టాలని నిర్ణయించింది. ఇక బుధవారం జరిగిన సబ్‌రిజిస్ట్రార్ల బదిలీల్లో పలు అక్రమాలకు అవినీతికి పాల్పడిన వారికి మంచి స్థానాల్లో పోస్టింగులు ఇచ్చారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో అక్రమ లేఅవుట్లకు రిజిస్ట్రేషన్ విషయంలో సస్పెన్షన్‌కు గురైన ఓ సబ్‌రిజిస్ట్రార్‌ను గత కొద్దిరోజుల కిందట యాదాద్రిభువనగిరి జిల్లాలో ఓ ముఖ్యమైన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పంపించారు. తిరిగి తాజా బదిలీల్లో ఆయనకు నల్లగొండ జిల్లాలోని ఓ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అదేవిధంగా నల్లగొండ జిల్లాలోని ఓ మారుమూల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా కొంతమందికి రిజిస్ట్రేషన్ చేసిన విషయంలో ఆరోపణలు ఎదుర్కొన్న సబ్‌రిజిస్ట్రార్‌కు యాదాద్రి జిల్లాలోని కీలకమైన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పోస్టింగ్ ఇచ్చారు. మొత్తంగా విధుల నిర్వహణలో అనుభవం ఉన్న వారిని పక్కన పెట్టి పైరవీలకు పెద్దపీట వేశారనేది స్పష్టమవుతోందని సంబంధిత శాఖలో చర్చ జరుగుతోంది. బదిలీల విషయానికొస్తే భువనగిరిలో పనిచేస్తున్న పీ శ్రీనివాసులును చండూరుకు బదిలీ కాగా నకిరేకల్‌కు చెందిన జీ అన్వేషితను జనగామకు, చౌటుప్పల్‌లో పనిచేస్తున్న కే సాయివికాస్‌ను దేవరకొండకు, చండూరులో పనిచేస్తున్న వీ అనూషను యాదగిరిగుట్టకు బదిలీచేశారు. అదేవిధంగా నల్లగొండలో జాయింట్ వన్ సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న కే వేణుగోపాల్‌రెడ్డిని హుజూర్‌నగర్‌కు, యాదగిరిగుట్టలో పనిచేస్తున్న కిషోర్‌ను కొడకండ్లకు, దేవరకొండలో పనిచేస్తున్న సందీప్‌ను చౌటుప్పల్‌కు, కోదాడలో పనిచేసిన అశోక్‌ను మోత్కూర్‌కు బదిలీ చేశారు. ఇక మిర్యాలగూడలో పనిచేసిన అరవింద్‌ను కోదాడకు, రామన్నపేటలో పనిచేసిన నగేష్‌ను నల్లగొండ జాయింట్ టు సబ్‌రిజిస్ట్రార్‌గా బదిలీచేశారు. నల్లగొండ సబ్‌రిజిస్ట్రార్ జాయింట్ టూగా పనిచేస్తున్న అలివేలు మంగమ్మను నల్లగొండలోని ఆడిట్ కార్యాలయానికి బదిలీ చేశారు.అదేవిధంగా బీబీనగర్‌లో పనిచేస్తున్న బలరామును మిర్యాలగూడకు, ఘనపూర్‌లో పనిచేస్తున్న నరేష్‌ను బీబీనగర్‌కు బదిలీచేశారు. నల్లగొండ ఏఆర్‌పీలో పనిచేస్తున్న రఘువర్ధన్‌ను నల్లగొండలోని జాయింట్ వన్ సబ్‌రిజిస్ట్రార్‌గా బదిలీ చేయగా నల్లగొండ ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న మధుకర్‌ను ఏఆర్‌సీ నల్లగొండకు బదిలీచేశారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

నల్లగొండ క్రైం, జూలై 31 : గంజాయిని విక్రయించే నలుగురిని అరెస్టు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. నిందితుల నుంచి కిలోన్నర గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ 'మిషన్ పరివర్తన్' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇందులో నల్లగొండ నుంచి కనగల్‌కు వెళ్లే దారిలో దర్వేశిపురం సమీపంలోని వేద ఫంక్షన్‌హాల్ వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి ప్యాకెట్లతో ఉన్నట్లు పక్కా సమాచారం అందిందన్నారు. కనగల్ ఎస్‌ఐ రామకృష్ణ సిబ్బందితో వెళ్లి పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుంచి గంజాయి ప్యాకెట్లు, బైక్, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని అదుపులోకి విచారించామన్నారు. నిందితులు నల్లగొండ బృందావన్‌కాలనీకి చెందిన పెద్దగోని అరవింద్, గుర్రంపోడు మండలం చేపూరి గ్రామానికి చెందిన సీత వంశీ, అదే గ్రామానికి చెందిన కొమ్ము అనిల్, కనగల్ మండలం జి.యడవల్లి గ్రామానికి చెందిన చిన్నపాక అరుణ్‌కుమార్‌లుగా గుర్తించామన్నారు. పెద్దగోని అరవిందమ్మ, సీత వంశీ విశాఖపట్టణంలోని గుర్తుతెలియని వ్యక్తుల నుంచి కిలోన్నర గంజాయిని రూ.20 వేలకు కొనుగోలు చేశారన్నారు. ఆ గంజాయిని దర్వేశిపురం వద్ద వారి స్నేహితులతో కలిసి అక్కడ ఉండగా వారిని అదుపులోని తీసుకున్నట్లు తెలిపారు. గంజాయిని కనగల్ చుట్టుపక్కల గ్రామాల్లోని యువకులకు, విద్యార్థులకు చిన్న పొట్లాలుగా చేసి 50 గ్రాములకు రూ.200, 100 గ్రాములు రూ.500లకు విక్రయించాలని చర్చించినట్లు తెలిపారు. గతంలో వీరి వద్ద గంజాయి కొనుగోలు చేసిన 20మంది బాధితులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. గంజాయి సమాచారం తెలిసిన వారు 8712670266 ఫోన్‌నెంబరుకు సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి విక్రేతలను పట్టుకున్న డీఎస్పీ శివరాంరెడ్డి, చండూరు సీఐ వెంకటయ్య, కనగల్ ఎస్‌ఐ రామక్రిష్ణ, సిబ్బంది రమేష్, సురేష్, వెంకన్న, వీరయ్య, సర్వరాజ్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, జానయ్యలను ఎస్పీ శరత్ పవార్ అభినందించారు.

పోలీసుల అదుపులో అనుమానిత యువకులు

బీబీనగర్, జూలై 31 : యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామశివారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న యువకులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఉదయం చెరువు సమీపంలో నిర్మానుష్య ప్రదేశంలో ఐదుగురు యువకులు తిరుగుతుండగా గ్రామస్తులు గుర్తించారు. వారిని చుట్టుముట్టి విచారించగా పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో గ్రామస్తులు డయల్-100కు కాల్ చేసి సమాచారం ఇవ్వడంతో ఎస్‌ఐ రమేష్ సిబ్బందితో వెళ్లి యువకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిని విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కాగా యువకులు సంచరిస్తున్న ప్రదేశంలో ఇంజక్షన్లు కనిపించడంతో డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను సేవించేందుకు వచ్చినట్లుగా గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

నల్లబెల్లం, సారా పట్టివేత

హుజూర్‌నగర్, జూలై 31 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తున్న 120 కిలోల నల్లబెల్లంను స్వాధీనం చేసుకున్నట్లు సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మేళ్లచెర్వు మండలం కొత్తవెల్లటూరు కాలనీకి చెందిన దాసు వీరబాబు వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 120 కిలో నల్లబెల్లం, ఐదు లీటర్ల సారా తరలిస్తుండగా దొండపాడు వద్ద తెల్లవారుజామున పట్టుకున్నట్లు తెలిపారు. కాగా నల్లబెల్లం విక్రయించిన ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వ్యాపారి సంకా వెంకట్రావుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో నాగరాజు, రవి, రుక్మారెడ్డి, నాగయ్య, గోపిరెడ్డి, మధు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

బొమ్మలరామారం, జూలై 31: అతివేగంతో కారు ఆటోను ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో ఈ ఘటన బుధవారం జరిగింది. ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన బొడ్డెల్లి బాలయ్య(54) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్న అతడి కుమారుడు బొడ్డెల్లి వెంకటేష్‌తో కలిసి ఆటోలో ఇబ్రహీంపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్నాడు. టీఎస్08 ఎఫ్‌డీ 1989 నెంబరు గల కారులో వేమూరి హరిబాబు హైదరాబాద్ నుంచి తుర్కపల్లి మండలం లక్ష్మాపూర్‌లోని ఫామ్‌హౌస్‌కి వెళ్తూ బొమ్మలరామారం గ్రామశివారులో అతివేగంతో కుడివైపు నుంచి వస్తున్న ఆటోను బలంగా ఢీకొనడంతో ఆటో రోడ్డుపక్కన పడిపోయింది. అదేవేగంతో కారు డీసీఎంను కూడా బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న బాలయ్యకు, ఆయన కుమారుడు వెంకటేష్‌కు తీవ్రగాయాలు కావడంతో అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాలయ్య మృతి చెందాడు. అతడి కుమారుడు వెంకటేష్ చికిత్స పొందుతున్నాడు. కారు నడుపుతున్న హరిబాబుకు కూడా గాయాలుకావడంతో ఆసుపత్రికి తరలించారు. బాలయ్య కుటుంబ సభ్యులు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్ తెలిపారు.



బొమ్మలరామారంలో కారు ఢీకొని దెబ్బతిన్న వాహనాలు

కొండమల్లేపల్లి: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఎస్‌ఐ రాంమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేశముఖీనికుంట చింత కుంట్ల పంచాయతీకి చెందిన ఏకుల రమేష్(36) టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి కొండమల్లేపల్లి నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. చిన్నఅడిశర్లపల్లి సమీపంలోని వ్యవసాయ ఉద్యానవవన కేంద్రం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో స్థానికులు చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. రమేష్‌కు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.



రమేష్(ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎనిమిది రోజులుగా చికిత్స పొందుతున్న యువకుడు బుధవారం మృతి చెందాడు. స్థానిక సీఐ రమేష్ బుధవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన కానుగంటి వినయ్(20) ఈ నెల 24 రోజున వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై వంగపల్లిలో ఆటో, బైక్ ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాయి. ఎనిమిది రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వినయ్ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రెండు కార్లు ఢీ: ఐదుగురికి గాయాలు

నాగార్జునసాగర్, జూలై 31 : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం వద్ద రెండు కార్లు ఢీకొని ఐదుగురికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ సంపత్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి మాచర్ల వైపునకు వస్తున్న కారు, మాచర్ల నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కార్లు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో హైదరాబాద్ నుంచి మాచర్లకు వెళ్తున్న కారులోని సిద్ధార్థ, రాజు, సతీష్, సంతోష్, హైదరాబాద్‌కు వెళ్తున్న కారులోని నాగులు, దినకర్‌లకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మునుగోడు రూరల్ : నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కొంపల్లి గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొంపల్లి గ్రామానికి చెందిన గంజి శివ, గంజి పరమేష్‌ల మధ్య భూవివాదం నడుస్తోంది. బుధవారం పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడేందుకు వేర్వేరు సమయాల్లో రావడంతో సమస్య పరిష్కారం కాలేదు. దీంతో పరమేష్ మరొకరితో కలిసి హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తుండగా వెనక నుంచి శివ వస్తున్న కారు ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. వ్యక్తిగత కక్షపూరితంగానే ఈ సంఘటనకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాటం

మఠంపల్లి, జూలై 31 : గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో బుధవారం సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు బాలునాయక్ అధ్యక్షతన జరిగిన జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. పోడు భూముల సాగుచేస్తున్న రైతులకు పట్టాలు ఆగస్టు 15వ తేదీ నాటికి ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ప్రభుత్వం ఒత్తిడి తెస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా పట్టాలు ఎలా పంపిణీ చేస్తారో చెప్పడం లేదన్నారు. మఠంపల్లి మండలంలో గిరిజనులకు ఇచ్చిన అటవీ, రెవెన్యూ, ప్రభుత్వ భూములను ప్రైవేటు కంపెనీలు బలవంతంగా ఆక్రమించుకుంటున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆ భూములపై తిరిగి గిరిజనులకు హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య వీరభద్రంనాయక్, సహాయ కార్యదర్శి ఎం.రవినాయక్, సంఘం సీనియర్ నాయకులు భూక్య పాండునాయక్, వెంకటేశ్వర్లునాయక్, బానోతురాజునాయక్, స్వామినాయక్, బానోతువినోద్‌నాయక్, సమన్‌నాయక్, గోపినాయక్, ప్రజా సంఘాల నాయకులు పల్లె వెంకటరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వట్టెపు సైదులు, శీలం శ్రీను, హుస్సేన్ పాల్గొన్నారు.

'అవ్వా.. కాస్త నీళ్లివ్వవా'

- ఇచ్చేందుకు లేస్తుండగా వృద్ధురాలి మెడలోని గొలుసు అపహరణ
- వచ్చిన కారులో పరారైన ముగ్గురు
- తులం బంగారు గొలుసు చోరీ

దేవరకొండ, జూలై 31 : 'అవ్వా కాస్త మంచినీళ్లివ్వవా' అంటూ పలకరించి వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసు అపహరించారు. వచ్చిన కారులోనే ముగ్గురు పరారయ్యారు. ఈ సంఘటన దేవరకొండ మండలం కొండభీమనపల్లిలో బుధవారం సాయంత్రం జరిగింది. సీఐ నర్సింహులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండభీమనపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు కనకటి లక్ష్మమ్మ కుమారుడు, కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉంది. బుధవారం సాయంత్రం గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు కారులో వచ్చి ఒంటరిగా ఉన్న లక్ష్మమ్మను అవ్వా మంచినీరు ఇవ్వవా అని అడిగారు. ఆమె కూర్చున్న చోటు నుంచి లేచేలోగా ఆమె మెడలో ఉన్న సుమారు రూ.60 వేల విలువైన తులం బంగారు గొలుసు అపహరించుకుని కారులో పరారయ్యారు. దీంతో లక్ష్మమ్మ కేకలు వేయగా ఇరుగు పొరుగువారు వచ్చేలోగా వారు పరారయ్యారు. లక్ష్మమ్మ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

బొర్రోలగూడెంలో..

చౌటుప్పల్ రూరల్ జూలై 31 : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పంచాయతీ మధిర బొర్రెలగూడెంలో భారీ చోరీ జరిగింది. సీఐ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొర్రోలగూడెం గ్రామానికి చెందిన ములుగు ప్రభాకర్ స్థానిక క్రషర్ పరిశ్రమలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ బంధువుల ఇంటికి కుటుంబసభ్యులతో కలిసి వెళ్లాడు. రాత్రి దొంగలు ఇంటి తాళం విరగ్గొట్టి బీరువాలో దాచి ఉంచిన 12 తులాలల బంగారం, రూ.9లక్షల నగదు అపహరించారు. బుధవారం ఇంటి పక్కన ఉన్న స్థానికులు తాళం విరగొట్టిన విషయం ఫోన్ ద్వారా తెలపడంతో ప్రభాకర్ ఇంటికి వచ్చాడు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం విరగ్గొట్టి ఉంది. బంగారం, నగదు అపహరించినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు

భర్తతో గొడవపడి మహిళ అదృశ్యం

కొత్తపేట, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం కొండన్‌పల్లికి చెందిన మహిళ హైదరాబాద్‌లో అదృశ్యమైంది. కొండన్‌పల్లికి చెందిన తండరుపల్లి ఇస్తారి, తండరుపల్లి లక్ష్మమ్మ(45) దంపతులు నాగోల్ సాయినగర్‌లో ఉంటున్నారు. లక్ష్మమ్మ ఖైరతాబాద్‌లోని దక్కన్ గ్రామీణ బ్యాంకులో అటెండరుగా పనిచేస్తోంది. కొండన్‌పల్లిలో వారికి కొంత వ్యవసాయ భూమి ఉంది. సదరు భూమి వివాదం విషయమై ఇద్దరి మధ్య తరచూ గొడవ జరిగేది. జూలై 29వ తేదీన వారిద్దరి మధ్య భూమి విషయంపై గొడవ జరిగింది. మరుసటి రోజు సాయంత్రం లక్ష్మమ్మ వ్యర్థాలు బయట పారబోసి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతడు ఆమె ఆచూకీ కోసం అంతటా వెతకినా కనిపించలేదు. బుధవారం ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



లక్ష్మమ్మ

ఎమ్మెల్యే వీరేశంకు చేనేత ప్రతినిధుల సన్మానం



ఎమ్మెల్యే వీరేశాన్ని సన్మానిస్తున్న చేనేత సంఘాల ప్రతినిధులు

చౌటుప్పల్ రూరల్, జూలై 31 : చేనేత కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేనేత ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట చేనేత సంఘాల్లో పేరుకుపోయిన వస్త్ర నిల్వలు, చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు ప్రతినిధులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బోర్డ్ సభ్యుడు భారత వాసుదేవ్, చేనేత సంఘాల అధ్యక్షుడు అప్పం రామేశ్వరం, ప్రతినిధులు పున్నా జగన్‌మోహన్, గంగుల రాజిరెడ్డి, తిమ్మపురం మహేందర్‌రెడ్డి ఉన్నారు.

యాదగిరీశుడికి లక్ష పుష్పార్చన

భువనగిరి అర్బన్, జూలై 31 : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో బుధవారం ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పుష్పమాలికలు, పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించిన అర్చకస్వాములు ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సహస్రనామ పఠనాలు, వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. గంటపాటు పూజ పర్వం కొనసాగింది.




లక్ష పుష్పార్చన చేస్తున్న అర్చకులు

నిత్యపూజలు

సుప్రభాతంతో స్వామిఅమ్మవార్లను మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువైన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను అభిషేకరించి తులసీదళాలతో సహస్రనార్చనలు జరిపారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో స్వామిఅమ్మవార్లను అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అలంకార వెండిజోడు సేవలు, సహస్రనార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్యపూజలు కొనసాగాయి. కొండపైన శివాలయంలో రుద్రహవనం నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 11,34,384 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కాగా ఆలయ ఉప ప్రధానార్చకుడు పీ భాస్కరాచార్యులు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులను సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఈవో భాస్కర్‌రావు, ప్రధానార్చకుడు లక్ష్మీనరసింహాచార్యులు, డీఈవో భాస్కరశర్మ, ఏఈవోలు గజవెల్లి రమేష్‌బాబు, రఘు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

దామరచర్ల, జూలై 31 : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలకేంద్రంలో జరిగింది. ఎస్‌ఐ ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం కేంద్రానికి చెందిన కంచరకుంట్ల రమణారెడ్డి(39) స్థానికంగా పాతఇనుము దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. పెనుగులాటలో రమణారెడ్డి తలకు తీవ్రగాయమైంది. అనంతరం రమణారెడ్డి తీవ్ర మనస్తాపంతో పక్క గదిలోకి వెళ్లి ఉరివేసుకున్నాడు. కొంతసమయం తర్వాత గమనించిన భార్య సుమలత తలుపులు తెరిచి చూడగా అప్పటికే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రమణారెడ్డి వరుసకు సోదరుడైన చిట్యాల మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు. రమణారెడ్డి తలకు గాయం ఉండడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. రమణారెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



రమణారెడ్డి (ఫైల్)

అసంపూర్తిగానే అభివృద్ధి పనులు


మోత్కూరు మునిసిపాలిటీ వ్యూ

● మునిసిపాలిటీ ఏర్పడి నేటికి ఆరేళ్లు
● ప్రజలకు కనీస సౌకర్యాలు కరువు

మోత్కూరు, జూలై 31: మోత్కూరు మునిసిపాలిటీగా ఏర్పడి ఆరేళ్లైనా అభివృద్ధి పనులన్నీ అసంపూర్తిగానే ఉన్నాయి. మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నట్టు అధికారులు, అధికార పార్టీ (ఎవరు అధికారంలో ఉంటే వారు) నాయకులు చెబుతున్నప్పటికీ గ్రామ పంచాయతీగా ఉన్ననాటికంటే సామాన్యుడికి అందిన అదనపు సౌకర్యం శూన్యం అన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మోత్కూరు మునిసిపాలిటీ చేయడంతో ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రజాప్రతినిధి పదవులు, కూలీల ఉపాధి లాంటి అవకాశాలను చేజారిపోయాయి. మోత్కూరు, కొండగడప, బుజిలాపురం పంచాయతీలను కలిపి మోత్కూరును మునిసిపాలిటీగా ఏర్పాటు చేశారు.

మునిసిపాలిటీకి నిధుల కొరత

మునిసిపాలిటీకి ఏడాదికి ఆస్తి పన్ను డిమాండ్ సుమారు రూ. కోటి ఉండగా సుమారు రూ.65లక్షల నుంచి రూ.70లక్షలు వసూలవుతుందని అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నెలకు రూ.6లక్షలు పట్టణ ప్రగతి నిధులు వచ్చేవని, నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగి డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగా గత నవంబరు నుంచే పట్టణ ప్రగతి నిధులు నిలిచిపోయాయంటున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంటుతో కలిపి నెలకు సుమా రు రూ.3.50 లక్షలు అదికూడా రెండు, మూడు మాసాలకోసారి వస్తున్నాయంటున్నారు. మునిసిపాలిటీలో పారిశుధ్య సిబ్బందితో కలిపి మొత్తం 69 మంది ఉద్యోగులు ఉన్నారు. వారికి నెలకు రూ. 12.50లక్షలు వేతనా లు చెల్లిస్తున్నారు. వాహనాల డీజిల్ ఖర్చు, మంచి నీటి మోటార్లు, పైపు లైన్ మరమ్మతులు, స్టేషనరీ, ఇతర మెయింటేనెన్స్ ఖర్చులకో రూ.1.50 లక్షలు పోతాయి. మిగిలిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంటుంది.

ఉపాధిహామీ పథకానికి దూరమైన కూలీలు, రైతులు

మోత్కూరు మునిసిపాలిటీ కావడంతో మోత్కూరు, కొండగడప, బుజిలాపురం గ్రామాల కూలీలకు ఉపాధి హామీ పథకం వర్తించక మోత్కూరులో 4156 మంది కూలీలు, బుజిలాపురంలో 685 మంది కూలీలు, కొండగడపలో 1090 మంది కూలీలు ఉపాధికి దూరమయ్యారు. మునిసిపాలిటీల్లోనూ ఉపాధి హామీ పథకం వర్తింప జేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల ముందు రూ.10 కోట్లు మంజూరు

అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో నిర్వహించిన తుంగతుర్తి ప్రగతి నివేదన సభలో అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మోత్కూరు మునిసిపాలిటీకి రూ.10కోట్లు మంజూరు చేశారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో నిధులు విడుదల కాలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి ఆ నిధులు మంజూరు చేయించారు. ఆ నిధుల నుంచి మెయిన్‌రోడ్డు వెంట ఇరువైపుల సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి రూ.5 కోట్లు, వార్డుల్లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.4కోట్లు, వరదనీరు వెళ్లిపోవడానికి ఎస్‌బీఐ సమీపాన డ్రైన్ నిర్మాణానికి రూ.కోటి కేటాయించారు. ఆ పనులు అంచనాలు రూపొందించే దశలోనే ఉన్నాయి.

పనుల పురోగతిలో మందగమనం

● వైకుంఠదామం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. ఒక కోటి నిధులు మంజూరు చేయగా 90శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నీటి సౌకర్యం కల్పించలేదు.

● ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరయ్యాయి. రెండేళ్లు గడిచినా ఇంకా పిల్లర్ల దశలోనే ఉంది. దాని వ్యయాన్ని రూ. 4 కోట్లకు పెంచనున్నట్టు తెలిసింది.

● ఆధునిక దోబీ ఘాట్‌కు రూ.1 కోటి నిధులు మంజూరు కాగా అగ్రిమెంటు లేకుండానే కాంట్రాక్టర్ పని ప్రారంభించి అర్ధాంతరంగా నిలిపి వేసినట్టు మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

● వార్డుకు ఒక క్రీడా ప్రాంగణం, పట్టణ ప్రకృతి వనం అన్నారు. నాలుగు చోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అవి కూడా వినియోగంలో లేవని చెప్పవచ్చు. 8చోట్ల పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. అవీ అంతంత మాత్రంగానే ఉన్నాయి.

చేజారిన ప్రజాప్రతినిధులయ్యే చాన్స్



మోత్కూరులో 16 వార్డులు, 3 ఎంపీటీసీ స్థానాలు, కొండగడప, బుజిలాపురం గ్రామాల్లో పదేసి వార్డులు, ఒక ఎంపీటీసీ స్థానం, మూడు సర్పంచ్ పదవులు, గ్రామ పంచాయతీకి ముగ్గురు కోఆప్షన్ సభ్యుల చొప్పున 9 మంది, మూడు గ్రామపంచాయతీల్లో కలిసి మొత్తం 52 మందికి అవకాశాలు దక్కేవి. ఇప్పుడు 12 వార్డు కౌన్సిలర్లు, నలుగురు కోఆప్షన్ సభ్యులతో కలిపి 16 మందికి మాత్రమే పదవులు లభిస్తున్నాయి. ఈ గ్రామాల నాయకులు ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, జడ్పీటీసీ తద్వారా జడ్పీచైర్మన్ అయ్యే అవకాశాన్ని కోల్పోయారు.

-డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్, మోత్కూరు

రోడ్డు విస్తరణలో ఉన్న ఇల్లు పోయింది



నేను మోత్కూరులో చిన్న కిరాణం దుకాణం నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడిని. మోత్కూరు మునిసిపాలిటీ కావడంతో చేకూరిన అదనపు ప్రయోజనం ఏమీలేదు. రోడ్డు విస్తరణలో ఉన్న ఇల్లు పోయింది. పరిహారం ఇవ్వలేదు. ప్రత్యామ్నాయం చూపలేదు. ఉన్న ఇల్లు పోవడంతో నా కుటుంబం రోడ్డున పడింది. ఇళ్లు పూర్తిగా కోల్పోయిన వారికి ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.

-మిర్యాల వెంకటేశ్వర్లు, మోత్కూరు

ప్రజలపై భారం పడింది



మోత్కూరు మునిసిపాలిటీ అయ్యాక చెప్పుకోదగిన స్థాయిలో అభివృద్ధి చెందక పోగా పేద ప్రజలపై భారం పడింది. ఇంటి పన్నులు రెట్టింపు అయ్యాయి. ఇంటి పన్ను అడ్వాన్సుగా చెల్లించకుంటే రూ.రెండు శాతం చక్రవడ్డీతో వసూలు చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులకు మామూలు ఇంటి నిర్మాణ అనుమతికి కూడా రూ.యాబది, అరువది వేలు ఫీజు చెల్లించాల్సి వస్తున్నది.

-అన్నెపు వెంకట్, సీపీఐ మండల కార్యదర్శి, మోత్కూరు

మున్సిఫ్ మెజిస్ట్రేట్‌కోర్టు ఏర్పాటు చేయాలి


సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, జూలై 31: మోత్కూరు మండల కేంద్రంలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు, తుంగతుర్తి, అడ్డగూడూరు మండల కేంద్రాల్లో ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే సామేల్ బుధవారం అసెంబ్లీ సమావేశ మందిరంలో సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన సెంట్రల్ బృందం


మండల అధికారులతో కేంద్ర బృందం సభ్యులు

మోటకొండూరు, జూలై 31: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యలయాలు ఎంపీడీవో, ఐకేపీ సెంటర్, పోలీస్ స్టేషన్, నర్సరీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రలను బుధవారం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ సభ్యులు సందర్శించారు. వివిధ శాఖల అధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ పథకాల పనితీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో కువర్‌దీప్ సింగ్, రాహుల్ కుమార్, ఓంప్రకాశ్‌ఓజా, రోమన్‌కుమార్ జేనా, కమలేష్‌కమార్ మిన్, ఎంపీడీవో ఇందిర, ఏపీఎం సత్యనారాయణ, మండల వైద్యధికారి విజయ్, యశోధ, పంచాయతీ కార్యదర్శి భవాని పాల్గొన్నారు.

న్యాయవాది ఇస్మాయిల్ ఆశయాలను సాధించాలి



ఇస్మాయిల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి నాగేశ్వర్‌రావు

భువనగిరి రూరల్, జూలై 31: ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, న్యాయవాది ఎండీ.ఇస్మాయిల్ ఆశయాలను సాధించాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి నాగేశ్వర్‌రావు అన్నారు. భువనగిరి కోర్టు ఆవరణలో బుధవారం ఇస్మాయిల్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం న్యాయవాదులు రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమైనదన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బూరి హరినాధ్ గౌడ్, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, న్యాయవాదులు వంచ దామోదర్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, పైల లింగారెడ్డి, శెట్టి శ్రీకాంత్, వారాల నర్సిరెడ్డి, సోమయ్య, కుమార్, రాజశేఖర్ రెడ్డి, కిషన్, జంగారెడ్డి, ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి


యువతకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంతోష్‌కుమార్

భువనగిరి రూరల్, జూలై31: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని భువనగిరి రూరల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ సూచించారు. రాచకొండ కమిషనరేట్ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు భువనగిరి రూరల్ పోలీసులు బుధవారం మండలంలోని అనంతారం, ముత్తిరెడ్డిగూడెం, పగిడిపల్లి గ్రామాల్లో సైకిల్‌పై పెట్రోలింగ్ నిర్వహిస్తూ యువతకు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఎవ్వరైన డ్రగ్స్ సరఫరా , విక్రయించిన వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తాం


సమస్యలు తెలుసుకుంటున్న మునిసిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

భువనగిరి రూరల్, జూలై31: వార్డుల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. 'మన వార్డుకు మన చైర్మన్' అనే నినాదంతో రోజువారీ ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని 31వ వార్డులో ఇంటింటికీ పర్యటించి, సమస్యలను క్షేత్రస్థాయిలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్, మంచినీటి సమస్య, మురికికాల్వలు, సీసీరోడ్ల నిర్మాణం తదితర సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన వెంట కమిషనర్ పి.రామాంజులరెడ్డి, కౌన్సిలర్ భానోతు వెంకటనర్సింహనాయక్, అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు ఉన్నారు.

ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నెరవేర్చాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

ఆలేరు రూరల్, జూలై 31: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలుచేసి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట నిలబెట్టుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి కోటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆలేరులో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా మారుస్తానని చెప్పి ఎనిమిది నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చనందున నియోజకవర్గ ప్రజలు అసహనానికి గురవుతున్నారన్నారు. ఆలేరు పెద్ద వాగుపై నూతన బ్రిడ్జి నిర్మించాలన్నారు. దశాబ్ద కాలంగా ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పదవులు అనుభవించారే తప్ప ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, బేజాడి కుమార్, రాజయ్య, సుదర్శన్, శ్రీకాంత్, బాబు, చంద్రయ్య ఉన్నారు.

భవన కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పాండు

భూదాన్‌పోచంపల్లి, జూలై 31: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాష్ట్రంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఏళ్ల తరబడి కనీస వేతనాలు లేకుండా, కార్మిక చట్టాలు అమలు కాకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, కార్మికులు బాలయ్య, రవీందర్, నరేష్, సత్తయ్య, శ్రీను, మల్లయ్య చారి, నరసింహ, బాలరాజు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్పీఆర్డీ జిల్లా కార్యదర్శి ఉపేందర్

రామన్నపేట, జూలై 31: పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డి) జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా మహాసభల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి దేవస్థానంలో దివ్యాంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, అర్హులైన దివ్యాంగులకు తిరస్కరించిన సదరం సర్టిఫికెట్లు మళ్లీ ఇవ్వాలన్నారు. వికలాంగులకు పింఛన్, అంత్యోదయ కార్డులు అందజేయాలన్నారు. చదువుతో సంబంధం లేకుండా మోటార్ వెహికిల్స్ అందివ్వాలన్నారు. ఆసుపత్రుల్లో ఓపీ లైన్లలో ప్రత్యేక క్యూలైన్ కల్పించి వైద్యం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు సురిపంగ ప్రకాశ్, కోశాధికారి కొత్తపల్లి లలిత, ఉపాధ్యక్షుడు బలుగూరి అంజనేయులు, పిట్ట శ్యాంసుందర్, జిల్లా సహాయ కార్యదర్శి తుంగ భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్ తరహాలో బీవోఐ సేవలు


భువనగిరిలో బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిని ప్రారంభిస్తున్న జీఎం శ్రీవాస్తవ్

భువనగిరి రూరల్, జూలై 31: కార్పొరేట్ బ్యాంకుల తరహాలో బ్యాంకు ఆఫ్ ఇండియా(బీవోఐ) వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తోందని బీవోఐ జనరల్ మేనేజర్ మనోజ్‌కుమార్ శ్రీవాస్తవ్, రాష్ట్ర జోనల్ మేనేజర్ శిభ ప్రసాద్ బిస్వాల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భువనగిరిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు బ్రాంచిని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఈ బ్రాంచి 67వదని అన్నారు. ఈ బ్యాంకు ఆర్బీఐ అనుసంధానంగా లావాదేవీలు నిర్వహిస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల సేవలు అందిస్తామని అన్నారు. బ్యాంకు అధికారులు నాగేశ్వర్‌రావు, నిరంజన్, సుధాకర్, మేనేజర్ మహేష్ ఉన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ టౌన్, జూలై 31: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం వీధి వ్యాపారులు, మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇందిరా మహిళా శక్తి పథకంపై అవగాహన కల్పించారు. మునిసిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వరనాయక్, మునిసిపల్ మేనేజర్ పి.లింగయ్య, టౌన్ మిషన్ కో- ఆర్డినేటర్ బి.కవిత పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు

భువనగిరి రూరల్, జూలై 31: ఎన్నికల హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలె చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నోఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అడ్డగోలుగా షరతులు విధిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, వారిని చైతన్యపరచాలన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, రాష్ట్ర లీగల్ కో కన్వీనర్ వంగేటి విజయ్ భాస్కర్‌రెడ్డి, నాయకులు పట్నం శ్రీను, చందా మహేందర్, వేముల అశోక్, చందుపట్ల వెంకటేశ్వర్, సుర్వి లావణ్య, జయంతి, భిక్షపతి, ఉమాశంకర్‌రావు, కపిల్, ఉపేందర్, కృష్ణాచారి, శ్రీశైలం, నగేశ్, కోటేశ్ తదితరులున్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలు పరిష్కరించాలి



మోటకొండూర్: సమావేశంలో మాట్లాడుతున్న శివలింగం

మోత్కూరు, జూలై 31: మండలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటి సభ్యుడు దాసరి తిరుమలేష్ కోరారు. పౌర హక్కుల దినం సందర్భంగా బుధవారం మండలంలోని పనకబండ గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై మూడు మాసాలకోసారి కలెక్టర్ ఆధ్వర్యంలో జరగాల్సిన సమీక్ష సమావేశాలు జరగడం లేదన్నారు. పలు మండలాల్లో అధికారులు ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్షపూరితంగా మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో ఆర్ఐ దాసరి శ్రీనివాస్, ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిణి ప్రసన్న, గ్రామస్తులు నాగార్జున భూపాల్, అనిల్, లచ్చయ్య, యాదగిరి, కిష్టయ్య, స్వామి ఉన్నారు.

మోటకొండూర్ : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగహన కలిగి ఉండాలని తహసీల్దార్ శాంతిలాల్, ఎస్ఐ పాండు, పౌర హక్కుల జిల్లా కమిటీ మెంబర్ సురుపంగ శివలింగం అన్నారు. మండలంలోని కాటేపల్లి గ్రామంలోని దళిత కాలనీలో పౌర హక్కుల దినం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ పాండు, ఆర్ఐ రామరావు, వార్డెన్ ఆనంద్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, మధు పాల్గొన్నారు.

తప్పులు సవరించి, రుణమాఫీ జాబితా రూపొందించాలి

● మోత్కూరు సింగిల్ విండో పాలక వర్గం తీర్మానం

మోత్కూరు, జూలై 31: రుణమాఫీ అర్హుల జాబితాలో దొర్లిన తప్పులను సవరించి అర్హులైన రైతుల జాబితాలు వెంటనే రూపొందించాలని మోత్కూరు రైతు సేవా సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నిర్వహించిన పాలక వర్గ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సంఘంలో రైతులకు పంట రుణాల పరిమితి పెంచామన్నారు. ఎకరాకు రూ.45 వేల చొప్పున గరిష్ఠంగా రూ.1.50 లక్షలు పంట రుణం ఇస్తామన్నారు. పంట రుణాలు మాఫీ అయిన వారు, కొత్తవారు కూడా రుణాలు తీసుకోవచ్చన్నారు. అర్హత ఉండి మాఫీ కాని వారు ఏఈవో, తమ సంఘం సీఈవోను సంప్రదించాలన్నారు. పాలక వర్గం సమావేశంలో డైరెక్టర్లు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పురుగుల మల్లయ్య, జిట్ట లక్ష్మయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, సామ పద్మారెడ్డి, తాళ్లపెల్లి స్వామి, బుషిపాక సుజాత, బండ పద్మ, కారుపోతుల ముత్యాలు, సీఈవో కె.వరలక్ష్మీ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

భువనగిరి అర్బన్ : తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా తల్లి పాల ప్రాధాన్యాన్ని వివరించాలని మహిళ, శిశు సంక్షేమ అధికారి క్రిష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 1 నుంచి 7 వరకు తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

గుండాల: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు మద్దతు ఇస్తున్న సీపీఎం నాయకులను ముందస్తుగా బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, నాయకులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి కలీల్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలు, ఫర్టిలైజర్ షాపులను బుధవారం మండల వ్యవసాయ అధికారి సుజాత తనిఖీ చేశారు. దుకాణాల్లో రికార్డులు , స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని దుకాణ యజయానులను హెచ్చరించారు.

మోత్కూరు : మోత్కూరు మునిసిపాలిటీలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడానికి ఈ నెల 1 (గురువారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ ఏఈ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వలిగొండ : నిస్వార్థ నాయకుడు మాజీ ఎంపీపీ స్వర్గీయ తుమ్మల నర్సయ్య అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. తుమ్మల నర్సయ్య ప్రథమవర్ధంతి ఆయన స్వగ్రామం నర్సయ్యగూడెంలో కుటుంబసభ్యులు నిర్వహించారు. నర్సయ్య విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన కుమారులు తుమ్మల శ్రీనివాస్, తుమ్మల శ్రీధర్, నాయకులు సురేందర్, రవి ఉన్నారు.

వలిగొండ: మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల రామ్‌చందర్ గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబసభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీఎన్‌రెడ్డి పరామర్శించి రూ.5000 ఆర్థికసహాయన్ని అందజేశారు. ఆయన వెంట నాయకులు భాస్కర్, శ్రీను, వెంకన్న, రమేష్ ఉన్నారు.

మోత్కూరు : మోత్కూరు కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా పనిచేస్తున్న జె.కృష్ణవేణి రామన్నపేట మండలం జనంపల్లి గురుకుల పాఠశాలకు బదిలీ అయ్యింది. బుధవారం ఆమె పాఠశాల వదిలివెళుతుండగా విద్యార్థినులు కంటతడిపెట్టి ఆమెకు జ్ఞాపికను అందించి బాధతో వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎస్‌వో యాదమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోత్కూరు : పంచాయతీ కార్మికులు, ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారికి మద్దతు ఇచ్చి ఇప్పుడు అణచివేయడం ఏం న్యాయమని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం తీసుక వచ్చిన మల్టీపర్పస్ పని విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన కోరారు.

బొమ్మలరామారం: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న మాదిగల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ బొమ్మలరామారం మండల అధ్యక్షుడు తుడి నారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద మహాధర్నా కరపత్రాలను విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని మార్కండేశ్వరస్వామి దేవాలయం నూతన కార్యవర్గం బుధవారం కుల సంఘాల నాయకుల సమక్షంలో పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా అంకం యాదగిరి, కోశాధికారిగా ఇంజమూరి యాదగిరి ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.

రామన్నపేట: రామన్నపేట కోర్టు అనుమతుల విషయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అనుచిత వ్యాఖ్యలు చేయడం సకిరాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్ విమర్శించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామన్నపేట సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని ఏనాడూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హైకోర్టుకు విజ్ఞప్తి చేయలేదని అన్నారు. ఆయన హయాంలో రామన్నపేట అభివృద్ధికి నోచుకోలేదన్నారు. స్థానిక చెన్నకేశ్వర దేవాలయ పునర్నిర్మాణానికి నిధుల మంజూరుకై తప్పుడు జీవో తెచ్చారే తప్పా ఒక్క రూపాయి కూడా నిధులు తేలేదన్నారు. 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేస్తున్నట్లు శిలాఫలకం వేశారే తప్ప పనులు శూన్యమన్నారు.